# గాంధీజీ, కాంగ్రెసులకు నీచత్వము నాపాదిస్తూ, జనాబ్ జిన్నాకు పుల్ల లెక్కిస్తున్నాడు పీ. సీ. జోషీ.

నేను భారతదేశపు దృష్టియంతా త్వరలోనే బొంబాయిలో జరుగనున్న జిన్నా-గాంధీ సమావేశము పైపునేవుంది.

భారత స్వాతంత్ర్య ప్రసాదమునకు ప్రధాన అటంకముగ మన పాలకులచే ప్రేయస్త్రి చూపబడు "హిందూ-ముస్లిం సఖ్యతలేదు." అను సాకును తొలగించి, హిందువులు, మహమ్మదీయులు గూడ జాతీయ స్వాతంత్ర్య సంపాదనకు చేతులుకల్పి ముందంజవేయుటకు ఆ సమావేశము పునాదియగు గాక అని దేశమంతా ఆశిస్తూన్నది. జరుగనున్న గాంధీ-జిన్నా సమావేశం భారత జాతీయోద్యమంలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించగలదని దేశం తలంచుచున్నది.

ధర్మపన్నాలు.

జిన్నాపల్లేవి హిందూ-ముస్లిం సఖ్యత ఒక్కకృటిలో వస్తుందా అని కొందరు నిరాశాభావమును ప్రకటించవచ్చు. మరికొందరు హిందూ-ముస్లిం సఖ్యత లేనంతమాత్రాన్నే స్వాతంత్ర్యం సంపాదించుకోకుండ యెన్ని దేశాలు వున్నాయి? అనైక్యత వుండిగూడ దేశదేశాలు స్వాతంత్ర్యమును సంపాదించుకున్నాయు అని అనవచ్చు. యింకొందరు "భారత జాతీయ విప్లవైక్యత" యను సామ్రాజ్యవాద వ్యతిరేక సమైక్యత వుండనేవుంది అనీ అనవచ్చు.

ఇన్నిరకముల వాదనల్లోను సత్యంలేదనజాలం. అవితంగా అనేవారు పొరపడ్డారనీ అనజాలం. కానీ రాజకీయరంగంలో "వాస్తవికత"మేగల ప్రాధాన్యం ధర్మపన్నాలకు, సూత్రములకు వుండదు. పరిస్థితుల మార్పు కనుగుణ్యంగా నూతన ఎత్తుగడలు వేయగల్గుటే రాజకీయజ్ఞత్వ మనిపించుకుంటుంది. అంతేగానీ ధర్మపన్నాలు. రాజకీయజ్ఞత్వము పదినడిపి పీటముడిచే యెల్లకాలము బంధింపబడి యుండజాలదు. రాజకీయజ్ఞత్వము నూత్నపరిస్థితుల కనుగుణ్యంగా మార్పుచెందునట్లే, ధర్మపన్నాగములు, సూత్రములుగూడ రాజకీయజ్ఞత్వమున కనుగుణ్యంగా మార్పుచెందుచుండాలి. అనాడే విప్లవములు సజీవమగును. ఈ యదార్థమును తెల్పుకొనుటకు యేదేశాం అనుభవాలనూ తడవ నవసరంలేదు. 1930 వరకు అధినివేశ ప్రతిపత్తినే కోరిన భారతదేశం 1931 నుంచే సంపూర్ణ స్వాతంత్ర్యమును కోరుచున్నది. నూత్న పరిస్థితుల కనుగుణ్యంగా రాజకీయ ఎత్తుగడలు మార్చుకున్న ఫలితంగానే మన జాతీయ వాంఛలో ఈమార్పుతేగల్గినాం. అంతేగానీ "కాంగ్రెసు పుట్టింది బ్రిటిష్‌వారి సుపరిపాలనము అర్థించుటకే గాన అంతకుమించి మరేమీ అడుగగూడదు." అనగలరా ఎవరైనా? కావున పరిస్థితుల కనుగుణ్యంగా ఎత్తుగడలు మార్చటం పరస్పర వైరుధ్యపూరితమనుట పొరపాటు.

నేటి పరిస్థితులు.

ఈ బాక్‌గ్రౌండుతో రేపు జరుగనున్న గాంధీ-జిన్నా సమావేశమునుగురించి ఆలోచించాలి. దేశంలోని రెండు ప్రధాన రాజకీయపక్షముల సమావేశంగా యీ సమావేశమును భావించవచ్చు. గాంధీజీ తాను వ్యక్తిగతహోదాతోనే జిన్నాతో మాట్లాడబోతున్నానని యెంత అన్నప్పటికీ, కాంగ్రెసు వాదులు పెక్కుదు గాంధీ-జిన్నా సమావేశం జరగాలని, రాజాజీ సూచనంమీద వారిరువురు ఒకనిర్ణయానికి రావాలనీ వాంఛిస్తున్నారు. కాంగ్రెసు వాదులు యీ తడంవరకూ ఎక్కడా గాంధీజీ నాయకత్వంలో అవిశ్వాసం ప్రకటించుటకు సాహసించనేలేదు. కావున్నే గాంధీ-జిన్నా సమావేశం "కాంగ్రెసు-లీగుల సమావేశమే" అన సాహసించవచ్చు.

రెండు రాజకీయపక్షాల ఆశయం.

కాంగ్రెసు-ముస్లింలీగు. యీ రెండు రాజకీయ పక్షములూ, సంపూర్ణ స్వాతంత్ర్యాశయానికే యీనాడు కట్టుబడియున్నాయి.

## పాకీస్థాన సమస్య.

(కె. యల్. సింహా)

అయితే రెంటి ఆశయాలలోనూ ఒకప్రధాన భారతమ్యంవుంది. ముస్లింలీగు భారతదేశంలో ప్రత్యేక ముస్లిం రాజ్యం ఏర్పడాలంటుంది. కాంగ్రెసు యీ సమస్త భారత దేశము ఒకే రాజ్యంగా వుండాలని అంటుంది.

న్నా. ఏదైన భాగం భారత యూనియనునుంచి విడిపోదలచేట్లయితే, అట్టి భాగాన్ని యూనియను అర్థగించదు. అను సూత్రమును అంగీకరించుట ద్వారా యీదాయిగా ముస్లింలీగు కోర్కెనుగూడ, తన కార్యక్రమంలో మిళితంచేసింది. అయినప్పటికిన్నీ, యిది ముస్లింలీగును ఆకర్షించలేకపోయింది సున్పష్టంగా ముస్లింలీగు కోరే పాకీస్థాన్ను కాంగ్రెస్ అంగీకరించితేనే తప్ప కాంగ్రెసు సల్పు పోరాటంలో మహమ్మదీయులు పాల్గొనజాలరు అని లీగ్ నాయకుడు జనాబ్ జిన్నా మొదటినుంచీ అంటూ రావటమేగాక, కాంగ్రెసుకు ప్రాణప్రదమైన అగస్టు తీర్మానము బ్రిటిష్ ప్రభుత్వము పైనేగాక, ముసల్మానులమీదగూడ యుద్ధప్రకటనే అంటూ కాంగ్రెసుతో కలిసిరాలేదు.

"దీన్ని సాకుగా తీసుకొని హిందూ-ముస్లిం సఖ్యత" లేనందువల్లనే భారతదేశమునకు స్వాతంత్ర్యం యివ్వలేకపోతున్నాం అని బ్రిటిష్ ప్రభుత్వం తన నిజతత్వాన్ని మరుగుపరచి ప్రపంచాన్ని మోసగించుచున్నది.

దీనికి ప్రతియుత్తు.


సామ్రాజ్యవాదుల యీ కుంటిసాకులకు ప్రతిగా చతురత్వముతో గూడిన ప్రతియెత్తులవేవి. సామ్రాజ్యవాదుల స్వార్థమును వంచనలను ప్రపంచానికి చాటుతూ, మరొకవంక సామ్రాజ్య వ్యతిరేక భారత సంఘటనను దిట్టపరచుకొనుట జాతీయ నాయకుని విద్యుక్త ధర్మంగదా! ఈదృష్టితోనే గాంధీజీ ముస్లిం స్వయంనిర్ణయము నంగీకరించు రాజాజీ సూచనలబలపరిచారు.

కానీ ఈ యథార్థమును గమనించక, కమ్యూనిష్టులు గాంధీజీకి, కాంగ్రెసుకు నీచత్వాన్ని ఆపాదిస్తున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సి. జోషిగారు అగష్టు 20 తేది 'పీపుల్సువార్'లో "గాంధీ-జిన్నా సమావేశం ధర్మంకారాదు," అను వ్యాసంలో వ్రాసిన యీ దిగువ వాక్యములే యిందుకు నిదర్శనం.

కాంగ్రెసు తన సాంప్రదాయాల ననుసరించి, తను యోచించిన పద్ధతిన పోరాటాన్ని నడిపింది. కానీ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెసుకు ఆశాభంగంకల్గింది. అందుచేతనే యీనాడు గాంధీజీ జిన్నా వైపు మ్రొగ్గుచున్నారు. (అంతేగానీ) లీగు కోర్కెన్యాయసమ్మతమైందని లీగుకోర్కె నంగీకరించలేదు."

భారత స్వాతంత్ర్య ప్రతిరోధకులగు బ్రిటిష్ వారైతే సామ్రాజ్యవాదుల తాతలనిపించుకొనే పాసిజమును ప్రేమించు ప్రబుద్ధులుగూడ అనజాలని ఇలాంటి నీచపుమాటలు, భారతీయులందరూ గాంధీజీ పట్ల నక్కివినయాన్ని, కపట విశ్వాసాన్ని

—కొరవ 7.వ పేజీలో.



తాసిల్దారులో


## నోటీసు.

నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా, నెల్లూరు టవునులోని లక్ష్మీనారాయణ బస్సు సర్వీసు లిమిటెడ్ అను కంపెని, సదరు కంపెనివారి 22—8—44 తేది నాటి, ప్రత్యేక తీర్మానములో సదరు కంపెని వాలంటరీగా మొండ్లపల్లి వైండప్ కాబడవలెననియు మేనేజింగు డైరెక్టరు అయిన జనాబ్ ఆదంఖాన్ సాహెబ్‌గారు లిక్విడేటరుగా నియమింప బడవలెననియు తీర్మానించియున్నారు.

మహమ్మద్ ఆదమ్‌ఖాన్.
లిక్విడేటరు.
లక్ష్మీనారాయణ బస్ సర్వీసు. లిమిటెడ్, నెల్లూరు.



## దుర్గలకోటా పశ్నలు

6 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీల్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి సీసీల్లు కవరునకూ పంపుటకు రు. 1—12—0.

సర్వ కార్యములకు అభివృద్ధినిచ్చు హనుమాన్ యంత్రం రూ. 10—0—0. ప్రభావము కన్పించనియెడల డబ్బు వాపసు యివ్వగలరు.

—మెస్సరిస్టు
మల్లాప్రగడ రామారావు, తెనాలి.

# నెల్లూరు జిల్లా నూలు వర్తకుల మహాసభ.

నెల్లూరుజిల్లా నూలు వర్తకుల మహాసభ 28 తేదీన నెల్లూరు మ్యునిసిపల్ లిమిట్సు ఆవల, కంచర్ల వారితోటలో మద్రాసు నూలువర్తక సంఘాధ్యక్షులు శ్రీ కిషన్‌దాస్ గిరిధర దాస్‌గారి అధ్యక్షతన జయప్రదంగా జరిగింది.

జిల్లా మొత్తంమీద 150 మంది (లైసెన్సులు పొందిన) నూలు వర్తకులున్నారు. సభకు వారిలో సుమారు 100 మందిదాకా వివిధ తాలూకాలనుంచి విచ్చేశారు.

ఉదయం అధ్యక్షుని పుష్పమాలాలంకృతులచేసి కారులో ఆసీనులగావించి ఉత్సవం జరిపారు. ముందు బ్యాండువాయిద్యం, ఆ వెనుక వర్తక ప్రతినిధులు, కారువెనుక ప్రేక్షకులు.... ఉత్సవం మొత్తంమీద బాగాజరిగింది.

మధ్యాహ్నం భోజనానంతరం మహాసభ ప్రారంభమైంది. సభకు ప్రత్యేక ఆహ్వానంపై నెల్లూరు జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలర్ ఆఫీసరుగారుగూడ విచ్చేశారు.

మామిడితోటలో చెట్లమధ్య, అధ్యక్షవేదిక సూక్ష్మంలో మోక్షం అన్నట్లుగా అంత పటాటోపం లేకుండా, మరీ పిటీమీటింగువలెగాక, రమణీయంగా అమర్చారు.

ప్రార్థనానంతరం ఆహ్వాన సంఘాధ్యక్షుడు (నెల్లూరు టవును నూలువర్తక సంఘాధ్యక్షులు) అందరికీ స్వాగత మొసంగినపిమ్మట, మహాసభాధ్యక్షులు కిషన్‌దాస్ గిరిధరదాస్‌గారు తమ అధ్యక్షోపన్యాసాన్ని ఇంగ్లీషులోచదివి గుజరాతీ, తెలుగు తమిళ, సమ్మిళితమైన తెలుగు భాషలోగూడ మాట్లాడారు.

నూలువర్తకులనేగాక మొత్తంమీద అందరు వ్యాపారస్థులనూగూడ వుద్దేశించుచూ "అధిక లాభార్జనాసించి, అనవసర అవస్థలు, కష్టాలకు గురియై, అవమానముపాలై చింతించేదానికన్నా వర్తకులు స్వల్పలాభముతో సంతుష్టులై సౌమ్యంగా వ్యాపారం సాగించి నడుచుకోవటం క్షేమమని" హెచ్చరించారు.

ఆగస్టు 12 తేది నూలు కంట్రోలు ఆర్డరును గురించి మాట్లాడుతూ "అది నూలువ్యాపారమును అస్తవ్యస్తం చేసిందంటూ," యుద్ధకాలంలో ప్రభుత్వ శక్తియుక్తులన్నీ విజయసాధన విషయంలో కేంద్రీకరించ బడివున్న యీ కాలంలో సార్వజనంలో "కంట్రోలురాజ్యం" వచ్చిందనీ, కంట్రోలు విధానాన్ని నిరసిస్తూ అసమ్మతిని ప్రకటించేదానికన్నా, ప్రభుత్వఆశయము నెరవేర్పుటలో వర్తకులు తోడ్పడుతూ కంట్రోలు విధానమును జయప్రదం గావించాలనీ, ఇందులో నిజమైన కష్టనిష్ఠూరాలుంటే యెడల, వాటిని రాష్ట్రీయ టెక్స్‌టైల్ కమీషనర్ గారికి తెల్పుకొని నివారించుకోనగునని హితవానం గారు.

"ప్రభుత్వమువల్లనేగాక ప్రజలవల్లగూడ వర్తకులకు బాధ్యతలున్నాయనీ, ప్రభుత్వం ప్రజలమధ్య 'లింకు' లాగా వర్తకులుండాలనీ, హితబోధ చేసిన మీదట "వర్తకులతోగూడ దొంగలున్నారు; యీ దొంగతనాన్ని మాని బ్లాకుమార్కెట్టును అరికట్టి, ప్రభుత్వముకు-ప్రజలకు తోడ్పడటమే సాంఘికసేవయని గుర్తించాలని బోధించారు.

పిమ్మట నెల్లూరుజిల్లా నూలువర్తకులసంఘమునకు 20 మంది సభ్యులుగల ఒక కార్యాలోచన కమిటీని యెన్నుకొన్నారు.

జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలరుగారు 'నూలు కంట్రోలు స్కీము' ను వివరించినపిమ్మట తీర్మానాలు చేశారు. సభ జయప్రదంగా రాత్రికి ముగిసింది.

(మా. వి)


## వీటో (Wheato)

గోధుమ ఆహారము.

★

మధుమేహ రోగులకును, గర్భిణీ స్త్రీలకును, బాలింతలకును, బలహీనులకు, బలము,శరీర పుష్టి కలిగించును.

దొరకుచోటు :—

శ్రీనిధి లిమిటెడ్,

బ్రాంచి : ట్రంకురోడ్డు. :: నెల్లూరు.

SRINIDHI LIMITED.,
(H. O.) MADRAS.



తెనాలి

## సహదేవ పశువైద్య ఫార్మసీలో

దొరకు మందులు.

శాస్త్రసమ్మతముగా అభినవ సహదేవ డాక్టర్ : యేచెళ్ల శ్రీరాములుచౌదరిగారు తయారు చేసిరి.

1. పశుబలవర్ధని :-పశువులకు బలము శక్తి గలిగించుటకుపయోగపడును. సైను రు 2-8-0.

2. అశ్వబలవర్ధని :-గుఱ్ఱములకు బలము, శక్తి గలిగించుటకుపయోగపడును. సైను రు. 3-0-0.

3. వాతారి :-వాతరోగములకన్నిటికి వాడవచ్చును: సైను రు. 2-8-0.

4. పశుమిత్ర :-జీర్ణరోగముల కన్నిటికి పని చేయును. సైను రు. 2-8-0.

5. జంతురక్షిణి :-అంటు వ్యాధుల రాకీయక కాపాడును. హాఫుసైను రు. 1-8-0.

6. క్షీరోజన్ :-పాలను వృద్ధిచేయును. రోగముల పోగొట్టును. సైను రు. 2-8-0.

7. వెటరినరీ ప్లాస్టర్ :-జంతువుల కంతులు, వాపులు, బెణుకులకు హాఫు సైను రు. 2-0-0.

8. హీలాన్ :-వ్రణములు, గాయములు,పుండ్లను మాన్పును. హాఫుసైను రు. 1-8-0.

9. కీటారి :-నుసిమిరి, తీల, ఏనుగగజ్జి, తోక నుసిమిరిని పోగొట్టును. హాఫుసైను రు. 2-0-0.

10. పశు నేత్రాంజనం :-కంటిపువ్వులు, కొయ్య గండలు పొరలను తగ్గించును. బొన్ను రు. 1-8-0

షరా :-యుద్ధమువలన కొద్దిగా తయారు చేయబడెను. ఏజన్సీలు ఈయబడవు. కావలసిన కేసులు పంపబడును. ఇట్లు,

చెరుకూరి వెంకటేశ్వరరావు,
మేనేజరు - తెనాలి.


## కావలి డి. ము. కోర్టులో

అసలు 275/1940.

I. A. 120/44.

వాది ; ఒక్కటిపాటి వెంకటకృష్ణారెడ్డి.

ప్రతివాదులు : 1. మహిబూరి వగయిరా—

3. రేబాల సుందరరామిరెడ్డి.

యీనెంబరు ప్రిలిమినరీ డిక్రీనిబట్టి ఫయినలు డిక్రీ ఇప్పించమని కోరి వాది పిటీషనుపెట్టుకొని యున్నాడు, 3 ప్రతివాది నోటీసుల్కగాను 6-9-44 కి వాయిదా వేయబడియున్నది. ఇందును గురించి ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు పగలు 10 గంటలకు కోర్టుకుహాజరై తెలుపుకోవలసినది. లేని యెడల ఏకపక్షమున విచారించి తీర్మానించబడును.

కావలి } యం. వెంకటనారాయణయ్య,
25-8-44. } వాది ప్లీడరు.

## కావలి డి॥ము॥ కోర్టులో

అసలు 151/1943 రు.

వాది : బయ్యా వెంకటసుబ్బయ్య

ప్రతివాదులు : 1. సురభి రామలింగయ్య వగైరా
4. చిరవు వెంకటసుబ్బయ్య పురపె సుబ్బరాయుడు - సాకిన వెన్నవనాయుడుపల్లె - కనిగిరితాలూకా.

యీనెంబరున వాది ప్రతివాదులమీద దావా తెచ్చినందుకు 4.వ ప్రతివాదికి నోటీసు జారీకానందున వల్ల కేషనునిమిత్తం 5-10-44 టికి వాయిదావేయబడియున్నది. వాయిదారోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై తమకుగల ఆక్షేపణలు తెల్పుకోవలసినది. లేనియెడల ఏకపక్షమున తీర్మానించబడును.

యం. వెంకటనారాయణయ్య,
వాది ప్లీడరు.


డైరెక్టరు :
వై. వి. రావు

కవి :
బలిజేపల్లి

కమల తండ్రి సీతయ్య పూరిసుంచివస్తే
వాకిట్లోనే రజని పరాభవించింది—

ఇద్దరు భార్యలమధ్య
తరాలేలా వున్నాడో ?

శ్రీ జగదీశ్ ఫిలిమ్సు వారి

# తాసిల్దార్

లో చూడండి.



డిస్ట్రిబ్యూటర్లు :
శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, కీల్పాకు, మదరాసు.
ది డక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు బెజవాడ, హైదరాబాద్.
ది జయశంకర్ ఫిలిమ్సు కార్పొరేషన్, బెంగుళూరుసిటీ.


Printer, Publisher, & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St., Nellore (S.I.)